www.netifocusnews.com

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

## తెలంగాణ జిల్లాలు





గాంధీ భవన్‌లో పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న పీసీసీ చీఫ్

# గాంధీ భవన్ సాక్షిగా తమ బలగంతో కాంగ్రెస్‌లో చేరిన సోమేశ్వర్‌రావు, రాజేశ్ నాయక్

- ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, హనుమండ్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు
- గాంధీ భవన్‌లో పీసీసీ చీఫ్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న డాక్టర్ సోమేశ్వరరావు మరియు రాజేష్ నాయక్

హైదరాబాద్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు, (నేటి ఫోకస్‌న్యూస్) -ఏప్రిల్ 24:

పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. నియోజకవర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుంది. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడానికి క్యూ కడుతున్నారు. అందులో భాగంగా గురువారం గాంధీ భవన్‌లో టిపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తొర్రూరు మండల అభివృద్ధి కమిటీ చైర్మెన్, నియోజకవర్గ స్థాయి నాయకుడు డా.పొనుగోటి సోమేశ్వర్ రావు ఆధ్వర్యంలో సుమారు 500 మంది కార్యకర్తలు కాంగ్రెస్ మిగతా 2లో..





గాంధీ భవన్ ఎదుట భారీ గజమాలతో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, ఝాన్సీరెడ్డిలను సన్మానిస్తున్న దృశ్యం

# దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు

- భూ సమస్యల పరిష్కారానికే 'భూ భారతి'
- సామాన్యులకూ అందుబాటులో పోర్టల్
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్

4వ పేజీలో..





# వరి పంట పక్వానికి వచ్చేదాకా ఆగాలి

- మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి

2వ పేజీలో..



## గాంధీభవన్ సాక్షిగా తమ బలగంతో కాంగ్రెస్‌లో చేరిన

# సోమేశ్వర్‌రావు, రాజేష్ నాయక్

(మొదటిపేజీ తరువాయి..)

పార్టీలో చేరారు. వారికి టీపీసీసీ చీఫ్ బి. మహేష్ కుమార్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో తొర్రూరు మాజీ సర్పంచ్ రాజేష్ నాయక్, రాయపర్తి మాజీ ఎంపిపి కంజర్ల ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీలు సొమ్లు నాయక్, బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ జాటోత్ సురేష్ నాయక్, రాజేందర్, భోజ్యా, బానోత్ శ్రీను, జాతోత్ నరేష్, పద్మా యకేందర్, రవి నాయక్, కృష్ణ మూర్తి, నరసింహ నాయక్, మైనారిటీ నాయకులు ఎం.డి. అన్వర్, యూత్ నుంచి వీరమనేని రాజు, గుగులోతు అశోక్, నెహ్రూ నాయక్, మహిళా విభాగం నుంచి కేతావత్ అనుజా, దారవత్ అనిత, విమల తదితరులు వున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మా అత్త కోడళ్ళను తక్కువ అంచనా వేసి మాజీ మంత్రి ఎర్రబెల్లి ఇంకా.. ఏదో ఆశతో ఉన్నారని, వారు ఆశలు వదులుకుంటే వారికే మంచిదని చెప్పారు. ఈ చేరికలు ఇంకా.. కొనసాగుతాయని, ఇంకా చాలా మంది నాయకులు రావడానికి సిద్ధంగా ఉన్నారు అన్నారు. బిఆర్ఎస్ పనితీరు నచ్చకపోవడముతో కాంగ్రెస్‌లో చేరాను అని డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘోర పరాజయం పాలైనప్పటికీ. పాలకుర్తి నియోజకవర్గం



నాయకుడు ఎలాంటి సమీక్షలు నిర్వహించకుండా, కనీసం బిఆర్ ఎస్ పార్టీ సంస్థ గత నిర్మాణం చేపట్టకుండా, గ్రామాల, మండలాల్లోని కార్యకర్తలను నిరుత్సాహపరిచే రీతిలో వ్యవహరించడంతో విసుగు చెందాను. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో అమెరికా నుంచి వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి పాలకుర్తి నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో పనిచేయడానికి నిర్ణయించుకున్నాను. వారి సారథ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని భావించి పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. నాతో పాటుగా పార్టీలో చేరిన మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులందరికీ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నుండి తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ‘ధరణి’తో రైతులకు తీవ్ర నష్టం



- భూభారతితో పారదర్శక విధానం
- దరఖాస్తు చేసుకున్న వారి సమస్యలు తీరుస్తాం
- అక్కన్నపేట సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్

**సిద్ధిపేట, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 24:**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు.

భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సాదాబైనామాల కింద ఆన్‌లైన్‌లో ఉన్నటు-వంటి అర్హత గల దరఖాస్తులను పరిష్కరిస్తామన్నారు.

## ములుగు కర్రగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

- ఐదుగురు మావోయిస్టుల మృతి

**ములుగు, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 24:**

ములుగు జిల్లాలోని తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భీమారంపాడు సమీపంలోని అటవీప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన భీకర పోరు ఐదుగురు మావోయిస్టులు మరణించారు. మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు హిడ్మాతో పాటు దాదాపు 2500 మంది మావోయిస్టులు భీమారంపాడు సమీపంలోని కర్రగుట్టలో ఉన్నట్లు నిఘావర్గాలకు ఇటీవల సమాచారం అందింది. దీంతో కర్రగుట్ట అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు రెండు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ చేపట్టింది. అటవీ ప్రాంతం మొత్తాన్ని అష్టదిగ్బంధనం చేయడంతో పాటు హెలికాప్టర్లతోనూ మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలోనే తారసపడ్డ మావోయిస్టులపై కాల్పులు జరిపి ఐదుగుర్ని హతమార్చారు. ఈ కూంబింగ్ ఆపరేషన్ నేపథ్యంలో భీమారంపాడు గ్రామస్తులు ఎవరూ కూడా బయటకు రావద్దని భద్రతా బలగాలు హెచ్చరికలు జారీ చేశాయి. కాగా, ఈ ఆపరేషన్ గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వరి పంట పక్వానికి వచ్చేదాకా ఆగాలి

- మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి

**పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఏప్రిల్ 24:**

వరి పంట పప్వానికి వచ్చేంతవరకు ఆగాలని అప్పటి వరకు కోతలు ప్రారంభించవద్దని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ అన్నారు. గురువారం మండలంలోని అవుతాపురం గ్రామంలోని రైతులు, హార్వెస్టర్ డ్రైవర్లకు వరి కోతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పక్వానికి రాకముందే కోస్తే తప్ప, తాలు వస్తాయన్నారు. రైతుకు నష్టం జరగకుండా వరి కోతలు చేపట్టాలన్నారు. అనంతరం పెద్దవంగర మండల కేంద్రంతో పాటు గంట్లకుంట, పోచంపల్లి, రామ చంద్రు తండాల్లోని ఐకెపి పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధ్యానం కొనుగోలు కేంద్రాలను ఏపీఎం రమణాచారి, పీఏసీఎస్ సీఈవో మురళితో కలిసి ఆయన సందర్శించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దళాలను నమ్మి రైతులు మోసపోవద్దని పేర్కొన్నారు.

## పోలీస్ శాఖకు సిఎం అభినందనలు

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 24:**

ఇండియా జస్టిస్ రిపోర్ట్ - 2025 లో తెలంగాణ పోలీస్ శాఖ దేశంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో డీజీపీ జితేందర్, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డిలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సిఎస్ శాంతికుమారి కూడా వారిని అభినందించారు.

## చంచల్‌గూడా జైలుకు అఘోరీ శ్రీనివాస్

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 24:**

అఘోరీ శ్రీనివాస్‌ను మహిళా జైలుకు తరలించారు. ఉమెన్ ట్రాన్స్ జెండర్ కావడంతో చంచల్ గూడ మహిళా జైలుకు పోలీసులు తరలించారు. యూపీలో అరెస్ట్ చేసిన అఘోరని బుదశారం హైదరాబాద్‌కు తీసుకొచ్చారు. అఘోరీ ప్రస్తుతం చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. మరోవైపు వర్షిణిని భరోసా సెంటర్‌కు తరలించినట్లు సమాచారం. రిమాండ్ నేపథ్యంలో అఘోరి శ్రీనివాస్‌ను ముందుగా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లిన పోలీసులు, అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఆయనను ట్రాన్స్ జెండర్ ఫీమేల్‌గా గుర్తించారు. దాంతో కంది సబ్ జైలు అధికారులు జైలులోకి ప్రవేశానికి నిరాకరించారు. దానితో పోలీసులు శ్రీనివాస్‌ను మరోసారి వైద్య పరీక్షల కోసం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్య నివేదిక ఆధారంగా ఆయనను ఏ జైలుకు తరలించాలన్న దానిపై అధికారులు నిర్ణయం తీసుకున్నారు.

# అవినీతి డిఎస్ఓ కాశీ విశ్వనాథంను కాపాడుతున్నదెవరు..?

-ధాన్యం పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్న ఘనుడు.
-ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడినా పట్టించుకోరా...?
-జిల్లా ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తా.
-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలో ధాన్యం పేరుతో కోట్లాది రూపాయలు దండుకుంటూ... తీవ్ర అవినీతికి పాల్పడుతున్న జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం వనపర్తి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీఎస్ఓ అవినీతి, అక్రమాలపై గత కొన్ని నెలలుగా ప్రధాన పత్రికల్లో చాలా కథనాలు వస్తున్నా కూడా ఉన్నతాధికారులు స్పందించడం లేదన్నారు. కరెంటు లేని మిల్లులకు, యంత్రాలు లేని మిల్లులకు ధాన్యం కేటాయించినట్టు ఆధారాలు ఉన్నప్పటికీ జిల్లా ఉన్నతాధికారులు ఆయనను ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావటం లేదన్నారు. డిఎస్ఓ కాశి విశ్వనాథ్ చేస్తున్న అక్రమాలకు ఉన్నతాధికారులకు ఏమైనా భాగస్వామ్యం ఉందేమో అన్న అనుమానం జిల్లా ప్రజలకు కలుగుతుందన్నారు. బ్లాక్ లిస్టులో ఉన్న మిల్లులకు, పిడిఎస్ బియ్యం పట్టుబడి, కేసులు నమోదైన వారికి ధాన్యం కేటాయించట్లేదని నీతి వాక్యాలు చెబుతున్న ఉన్నతాధికారులు నిబంధనలకు పాతర పెట్టి బడా మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు ఎందుకు చేశారో సమాధానం చెప్పాలన్నారు.

సాధారణ మిల్లర్లకు ఒక న్యాయం...బడా మిల్లర్లకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. కాసులిస్తే ఉన్నతస్థాయి అధికారులను సైతం తప్పుదోవ పట్టించే స్థాయిలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు తెగబడుతున్నారని, ఎలాంటి పని చేయడానికైనా సిద్ధమవుతున్నారన్నారు. వనపర్తి మండలంలో అసంపూర్తిగా ఉన్న ఓ బియ్యం మిల్లుకు పూర్తి స్థాయిలో యంత్రాలు ఏర్పాటు చేయని, విద్యుత్తు కనెక్షన్ లేకపోయినా ధాన్యం కేటాయించారని, వీటిలో 47 వేల బస్తాలు దారి మళ్లినట్లు ఇటీవల విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తని ఖీల్లో బయటపడిందన్నారు. మిల్లుల్లో మర ఆడించే యంత్రాలు తొలగించి ఏడాదైనా అధికారులకు సమాచారం లేకపోవడం విస్తు గొలిపే అంశమని, సీఎంఆర్ ధాన్యం కేటాయించిన మిల్లులు ఎక్కడ ఉన్నాయి? అవి మర ఆడిస్తున్నాయా? లేవా? అనేది కూడా తెలియని దుస్థితి జిల్లాలో నెలకొందన్నారు. కొందరు అధికారులు నిబంధనల్లోని చిన్న చిన్న వెసులుబాటును ఆసరాగా చేసుకొని వ్యక్తిగత ప్రయోజనాల కోసం మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లా పౌరసరఫరాల శాఖలో ఓ ప్రైవేటు వ్యక్తి అన్నీ తానై కార్యకలాపాలు సాగిస్తున్నాడని, ప్రధాన పత్రికలో కథనం ప్రచురితమైందని దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. డీఎస్ఓ అవినీతి అక్రమాలపై జిల్లా కలెక్టరుకి, సివిల్ సప్లయ్ కమిషనర్ కి డీజీ (విజిలెన్స్) కి కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అవినీతి అధికారులను ప్రోత్సహిస్తున్న జిల్లా ఉన్నతాధికారుల తీరుపై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆర్టీఐ విభాగం ఉపాధ్యక్షులు రాఘవేందర్, శ్రీరంగపురం మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్ మ్యాదరి రాజ, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో స్టేట్ టాపర్ గా నిలిచిన హెూమ్ గార్డ్ తిరుపతి కూతురు అనుశ్రీ ని అభినందించిన జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మహబూబాద్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 24

నిన్న విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయం లో హెూంగార్డ్ విధులు నిర్వహిస్తున్న మదాసు తిరుపతి %ఎ+ చీశీ%: 1095 కూతురు అనుశ్రీ హన్మకొండ విష్డమ్ జూనియర్ కాలేజ్ నుండి ఎంపీసీ మొదటి సంవత్సరం లో 468 మార్కులతో స్టేట్ టాపర్ గా నిలవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖూా% అనుశ్రీ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఉన్నత చదువులు అభ్యసించి మంచి స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్.ఐలు భాస్కర్, సోములు, మరియు హెూంగార్డ్ యూనియన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా గద్దల రమేష్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఏప్రిల్ 24:

మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో నూతన టిఆర్ఎస్ గ్రామ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా గద్దల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మండల గ్రామ, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వేముల రఘు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ షర్ఫుద్దీన్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్, పాలకుర్తి నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షుడు దుంపల వేణు సాగర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి దుంపల సమ్మయ్య, మాజీ ఉప సర్పంచ్ సోమ సతీష్, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పాశం రమేష్, గ్రామ సీనియర్ నాయకులు నీలం సాంబయ్య, దుంపల రాజు, గంగాధర్, సాయిలు, బైన రఘుపతి, పెద్ది బిక్షం, పాశం సంపత్, సోమ కిష్టయ్య, తిమ్మిడి వెంకన్న, దుంపల రాము, మాజీ వార్డు సభ్యులు ముస్కు మహేందర్, ఓరుగంటి బక్కయ్య, వెంకన్న, విష్ణు, రవికుమార్ పాల్గొన్నారు.



## ఈత సరదా విషాదంగా మారకూడదు

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వేసవి సెలవుల్లో పిల్లలకు ఈత సరదా విషాదంగా మారకూడదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. వేసవి కాలంలో పిల్లలు ఈత నేర్చుకునేందుకు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఆయన సూచించారు. తల్లిదండ్రులు పిల్లల విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని ఈత కొట్టే సమయంలో తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలన్నారు. చెరువులు, బావుల్లో ఈత నేర్చుకునే సమయంలో ఏవైనా జరగరాని ప్రమాదాలు జరిగితే తల్లిదండ్రులకు జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా పోలీసులు పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించే విధంగా చర్యలు తీసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు.

## పదోన్నతులు మరింత బాధ్యతలను పెంచుతాయి

-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



పదోన్నతులు తమ బాధ్యతలను మరింత పెంచుతాయని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఖిల్లా గణపురం పోలీసు స్టేషన్లో ఏఎస్ఐ గా విధులు నిర్వహించే సుధాకర్ ఎస్ఐగా పదోన్నతి పొందారు. అలాగే వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించే రాజా గౌడ్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో పదోన్నతులు పొందిన పోలీసు అధికారులకు పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. పదోన్నతులు పొందడంతో పాటు ప్రజలకు మరింత బాధ్యతాయుతంగా సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఉమామహేశ్వర రావు పాల్గొన్నారు.

## నల్లచెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు

-ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. గురువారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి నల్లచెరువు కట్టపై మార్నింగ్ వాక్ చేశారు. అనంతరం కట్టపై బిగించిన జిమ్ పరికరాలను సందర్శించి వ్యాయామం చేసే వారితో ముచ్చటించారు. కట్టకు ఇరువైపులా కంప చెట్లను తొలగించి పూల మొక్కలు నాటాలని మునిసిపల్ సిబ్బందికి సూచించారు. ఆ తర్వాత కిరాణా వ్యాపారులు, మాంసం విక్రయదారులతో కాసేపు ముచ్చటించి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచింది

## రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వ అనేక కార్యక్రమాలు చేపట్టింది, భూ సమస్యల పరిష్కారానికి "భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025",

## సామాన్య ప్రజలకు అందుబాటులో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



డోర్నకల్ నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 24

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి – చట్టం 25, అవగాహన సదస్సు గురువారం డోర్నకర్ మండల కేంద్రం, గోళ్ళచర్ల విజయ గార్డెన్ లో ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (రెవెన్యూ) కె.వీరబ్రహ్మంచారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, తదితరులు హాజరై తెలంగాణ గీతం ఆలపించి, పిపిటి, చదివి రైతులకు భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం అంశాలపై అవహన కల్పించారు,

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం రైతు భరోసా, రుణా మాఫీ, భూ భారతీ చట్టం, మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం, యువతకు స్వయం ఉపాధి ఆర్థిక అభివృద్ధి కోసం రాజీవ్ యువ వికాసం పథకం, అమలు, అర్హులైన ప్రతి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు, సన్న బియ్యం పథకం, బోనస్ పథకం, దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు, నూతన ఆర్ఓఆర్ చట్టం ద్వారా పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని, రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని స్పష్టం చేశారు.

భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం పై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయం పై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని గుర్తు చేశారు.

అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు.

గ్రామాలలో సర్వే చేసి, హద్దులు, నక్ష సిద్ధం చేయాలని సూచించారు, రైతులు, ప్రజలు చెరువు పూడిక తీతలు, చేపట్టి చెరువుల అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవలన్నారు, గ్రామాలలో మొక్కలు నాటాలన్నారు, రైతులు ఆధునిక పంటల పై మొగ్గు చూపాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలు చేర్పాలని సూచించారు,

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టం ప్రకారం దరఖాస్తు చేసుకున్న వారికి న్యాయమైన సేవలు, అందుతాయని, ఈ చట్టం ముఖ్యంగా విప్లవంతత్వం మైంది.

గత ధరణిలో రెవిన్యూ అధికారులకు ఎలాంటి అధికారాలు లేవని అన్నారు,

ప్రస్తుతం చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని, తద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన విస్తృత స్థాయిలో సహాయం అందుతుందన్నారు,

క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం వెసులుబాటుకల్పించింది.

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, మాట్లాడుతూ నూతన చట్టంపై రైతులకు సవివరంగా తెలియజేశారు,

ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ కృష్ణవేణి, ఎంపిడిఓ శ్రీనివాస్ ,సంబంధిత అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్

పెబ్బేరు మండలం యాపర్ల గ్రామానికి చెందిన లొంక గంగావతి, వెంకట్రాంరెడ్డి దంపతుల కుమారుడు అభిలాష్ రెడ్డి వివాహ రిసెప్షన్ వేడుక గురువారం యాపర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు ఎమ్మెల్యే మెగా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామస్తులతో ముచ్చటించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్ జయవర్ధన్ రెడ్డి, యాపర్ల గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగ్గిళ్ళ రామిరెడ్డి, పెబ్బేరు నాయకులు రంజిత్, మహేశ్వర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నాగవరం మధుసూదన్ గౌడ్, యాపర్లకు చెందిన శివ ప్రసాద్ రెడ్డి, సంతోష్ రెడ్డి, శ్యాంసుందర్, భీముడు, శ్రీరాములు, వెంకటేష్, భాను ప్రకాష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ముష్కర దాడికి నిరసనగా ముస్లింల భారీ ర్యాలీ

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఏప్రిల్ 24



కాశ్మీర్ లోయ ప్రాంతమైన మరో స్విట్జర్లాండ్ నుంచి తలపించే పర్యాటక ప్రాంతమైన ఫహల్ గామ్ ప్రాంతానికి విచ్చేసిన యాత్రికులపై పాకిస్తాన్ ముష్కరులు చేసిన దాడిని ఖండిస్తూ గురువారం తొర్రూర్ పట్టణంలో ముస్లిం నాయకులు మాజీ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు ఎం.డి జలీల్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎండి అమీర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను చేతుల పట్టుకొని ర్యాలీని మస్జిద్ నుండి గాంధీ విగ్రహం మీదుగా బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించి అనంతరం అమరవీరుల స్థూపం చౌరస్తాలో ముస్లిం నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదులు హిందువులపై జరిగిన ఉగ్రవాదుల దాడిని తమ ముక్తకర్ఠంతో ఖండిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ఈ కవ్వింపు చర్యలకు పాల్పడిన పాకిస్తాన్ పై కఠిన చర్యలకు పూనుకోవాలని కోరుతున్నామని అన్నారు ప్రశాంతంగా ఉండే ప్రాంతాలలో ముష్కరులు వివిధ ప్రాంతాల్లో దాడులకు పాల్పడటం ఎంతో విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జామ మసీదు సదర్ కమిటీ అధ్యక్షుడు అలీమ్, కార్యదర్శి ఎండి మౌలానా, కోశధికారి యూసఫ్, ముస్లిం మత పెద్దలు యాకూబ్ పాషా, సయ్యద్, గుంశావళి,గఫార్, మహమూద్,బాబా, జఫిరుద్దీన్, ఖలీల్,బషీర్, ఇస్లాం,రషీద్, రియాజ్, కరీం,గౌస్ పాషా, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ యూత్ సమీక్ష సమావేశం

## పాలకుర్తి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్

కొడకండ్ల నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 24

గురువారం కొడకండ్ల మండలంలోని లక్ష్మక్క పల్లి, రామన్నగూడెం, పాఖాల గ్రామాలలో యూత్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ యూత్ నాయకులు మన ప్రజా ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు , అర్థమయ్యే విధంగా వివరిస్తూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని, సూచించారు. %దీ=సా% పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పికొట్టాలని, రానున్న స్థానిక ఎలక్షన్లో అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను గెలిపించుకోవాలని, ఎంపీటీసీ, జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని, అందరికీ సమన్వయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దూది



మేట్ల యాకేష్ యాదవ్, AMC డైరెక్టర్ నారెడ్డి వెంకట్ రెడ్డి, లక్ష్మక్కపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీను, రామన్న గూడెం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సోమన్న, పాకాల గ్రామ పార్టీ అధ్యక్షులు, తుడి యుగంధర్ రెడ్డి, లక్ష్మక్కపల్లి గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పరశురామ్, రామన్న గూడెం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అజయ్, పాఖాల గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యాకంబరం మరియు యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.